# ప్రొద్దుటూరు కోర్టుకు హాజరైన సినీ నిర్మాత బండ్ల గణేష్



ప్రొద్దుటూరు క్రైం, జనవరి 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు కోర్టుకు సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ హాజ రయ్యారు. ప్రొద్దుటూరుకు చెందిన వ్యక్తి వేసిన చెక్ బౌన్స్ కేసులో వాయిదాలకు బండ్ల గణేష్ కొన్ని ఏళ్లుగా హాజరవుతున్నారు. అందు లో భాగంగా మంగళవారం ప్రొద్దుటూరు 1వ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి వద్ద చెక్‌బౌన్స్ కేసులో ఆయన హాజరయ్యారు. మరోవైపు బండ్ల గణేష్ సెటిల్ చేసుకోవడానికి వచ్చానని తెలిపారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 24 జనవరి 2024


## రాష్ట్ర ప్రగతి వైకాపాతోనే సాధ్యం

– సర్పంచిచే తాగునీటి బోరు ఏర్పాటు



వేంపల్లె, జనవరి 23, ప్రభాతవార్త

వేంపల్లెలోని గాండ్లవీధిలో మంగళ వారం గ్రామ సర్పంచి ఆర్.శ్రీనివాసులు చేతుల మీదుగా బోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వం ఆలయాల అభి వృద్ధితో పాటు అందుకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పించేందుకు చొరవ చూపనున్నట్లు వెల్లడించారు. ప్రజా శ్రేయస్సు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్ర ప్రగతి వైకాపా తోనే సాధ్యం అన్నారు. సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజాభివృద్ధి ప్రగతి పథంలో నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నం, సభ్యులు కల్లూరి హరి, పి.రామకృష్ణ, ఎం.బాబు, పి.శేఖర్, ఆర్.రామాంజనేయులు, ఎం.రమేష్, పి.రమేష్, పి.చెంద్రాయుడు, కె.రాము, పి.సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీల సమస్యలపై

# ప్రభుత్వం సానుకూల స్పందన హర్షనీయం

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, జనవరి 23, ప్రభాత వార్త :

అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్కారం చూపడం పట్ల వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్య క్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో రాజ కీయ భవిష్యత్తు లేదన్న కొన్ని రాజకీయ పార్టీలు అంగన్వాడీ ఉద్యోగులను సిబ్బం దిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వారికి అవకాశం ఇవ్వ రాదని కోరారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందించిన సహకా రాన్ని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. జగన్ ప్రభుత్వమెప్పుడూ సామా న్యుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకంగా ఉండ దన్నారు. అంగన్వాడీలు కోరిన కోర్కెలను నెరవేర్చుటకు ప్రభుత్వం అంగీ కారం తెలపడం హర్షదాయకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ లపై గుర్రాలతో తొక్కించి ఇష్టానుసారంగా ప్రవర్తించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఆర్థిక కరణాల దృష్ట్యా వారి సమస్యల పరిష్కార నిర్ణయంపై కొంత సమయం పట్టిందన్నారు. ప్రతి అంగన్వాడీ వర్కర్, ఆయాలకు మంచి జరగాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాజ కీయంగా లబ్ది పొందాలనుకున్న వారికి సమ్మె విరమణ చెంప పెట్టులాంటి దన్నా రు. తమ ప్రభుత్వం శాంతియుతంగానే ఉద్యోగుల సమస్యలను పరిష్క రిస్తుం దన్నారు. అంగన్వాడీల సమస్యల పట్ల చొరవ చూపిన సీఎం జగన్, మంత్రి బొత్సా సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. అంగన్వాడీలలో చిన్నారులు, గర్భవతులకు మెరుగైన సేవలను అంది వ్వాలని కోరారు. రాజకీయ కుతంత్రాలకు తావివ్వకుండా అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయాలని శ్రీకాంత్‌రెడ్డి సూచించారు.

# అధినాయకుల అండ...ఆక్రమణల దందా

## రెవెన్యూ బోర్డులకు రక్షణ లేదు...అధికారుల ఆదేశాలకు విలువలేదు



రాజంపేట,జనవరి 23, ప్రభాతవార్త

రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో, భూ అక్రమాల దందా రోజు రోజుకు మితిమీరి పోతున్నట్టు తెలుస్తుంది.మండలాల్లోని అధినాయకుల అండ ఆక్రమణ దారుల దందాలకు బాగానే భరోసా ఇస్తున్నట్టు తెలుస్తుంది. దీంతో ఎక్కడ ఖాళీ ప్రభుత్వ,పేదల భూమి కంటికి కనబడితే చాలు రాత్రికి రాత్రే యంత్రాలు పెట్టి చదును చేసి ముల్లకంచి వేసి ఆక్రమించడం పరిపాటిగా మారింది. దీంతో పేదల భూములు కూడా కబ్జాదారుల చేతుల్లో ఆక్రమణ గురవుతున్నాయి. బాధితులు, ఆక్రమణదారులను అడ్డుకునే శక్తి లేక రెవెన్యూ డివిజినల్, మండల స్థాయి తాహాశీల్దారులను ఆశ్రయిస్తున్నారు. అయితే అధికారులు స్పందించి సంబంధిత సిబ్బందిచే ఆక్రమిత భూముల్లో బోర్డులు నాటిస్తున్నారు. రెవెన్యూ అధికారులు నాటిన బోర్డులను కూడా ఆక్రమణదారులు లెక్క పెట్టకుండా పీకి పక్కన పడేసి కంచి వేస్తున్నారు. అధికారులు ఆదేశాల కంటే ఆక్రమణదారులకు భరోసా ఇస్తున్న మండలాల్లోనే అధినాయకులు అండ భరోసాలే అధికంగా ఉన్నట్లు తెలుస్తుంది. దీన్ని బట్టి చూస్తే రెవెన్యూ బోర్డులకు రక్షణ లేకుండా పోయినట్టు తెలుస్తుంది. మరి దారుణం అంటే అధికారుల ఆదేశాలకు విలువలు కూడా లేకుండా పోయిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల ఓబులవారిపల్లె, కోడూరు, చిట్వేలి, పుల్లంపేట, ఊటుకూరు, బోయినపల్లి, పోలీ, ప్రాంతాలలో జరిగిన భూ అక్రములను రెవెన్యూ అధికారులు ఏమాత్రం నిలుపుదల చేయలేకపోయారు. ఈ విషయం మండల స్థాయి తహాశీల్దార్ల దృష్టికి వెళితే అక్కడ ఉండే అధినాయకుల అనుమతి లేకుండా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని వాటిని స్వాధీనపరచుకోలేకపోతున్నారు. ఈ విషయమై డివిజనల్ స్థాయి అధికారులు దృష్టికి బాధితులు తీసుకెళ్తే అక్కడ తహాశీల్దారులకే అంటి అంటున్నట్టు ఆదేశాలు ఇచ్చి బాధితుల అర్జీలను,వారి బాధలను నీరుగారి స్తున్నట్టు తెలుస్తుంది.ఇటీవల ఓబులవారిపల్లి మండలంలో పెద్ద ఓరంపాడు రెవెన్యూలో సర్వేనెంబర్ 1150లో ఉన్న భూమిలోకి ఆక్రమణదారులు ఎవరు వెళ్లరాదని బోర్డు పెట్టారు. అయితే అక్కడ ఉన్న నాయకులు అండతో అధికారులు నాటిన బోర్డును అర్ధ రోజు కాకముందే, పీకి పక్కన పడేసి పర్మినెంటుగా ముల్లకంచెను వేసుకోవడం దారుణం. దీనిపై ఆర్డీవోకు, తాహాశీల్దార్‌కు బాధితులు ఫిర్యాదు చేసినా బోర్డు పీకిన వారిపై చర్యలు తీసుకోలేదు. అక్రమంగా వేసిన ముళ్ల కంచకు తొలగింపు లేనట్టు తెలుస్తుంది. ఇది జరగాలంటే అక్కడ ఉన్న అధినాయకుల అనుమతి ఈ అధికారులకు ఉండాలి. వారి అనుమతి లేకుండా ఆక్ర మిత భూముల్లో అడుగు కూడా పెట్టలేరని తెలుస్తుంది. రాజంపేట మండలంలోని ఊటుకూరు, బోయినపల్లి, పోలీ, ప్రాంతాలతో పాటు డివిజన్లోని అనేక మండ లాల్లో ఇదే తంతు కొనసాగుతుండడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే రెవెన్యూ శాఖ మండల స్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలకు న్యాయం చేసేందుకు లేక చట్ట ప్రకారం పనులు చేసేందుకు పైస్థాయి అధికారుల ఆదేశాలను పాటించేందుకు ఉన్నారా అన్నది అనుమానంగానే ఉంది. ఈ విషయమై సంబంధిత కొన్ని మండలాల్లోని తాహాశీల్దారులను వివరణ కోరగా మా దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు

## తెల్లవారగానే మద్యం విక్రయాలు.....నిద్రావస్తలో ఎక్సైజ్‌శాఖ?

రైల్వేకోడూరు,అర్బన్,జనవరి 23,ప్రభాతవార్త:



ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలు,బార్లు నిబంధనలకు నీళ్లు వదిలి,తెల్లవారకముందే బార్లు తెరిచి,మద్యం ప్రియులకు మద్యాన్ని విక్రయిస్తున్నారు.వీటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన సారా శాఖ పోలీసులు మద్యం మత్తులో జోగుతున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధాన్ని అంచలంచులుగా నిషేధించేందుకు ప్రభుత్వమే బార్లను మద్యం షాపులను విక్రయించేందుకు సన్నాహాలు చేసింది.ఈ నేపథ్యంలో అధికంగా ఉన్న మద్యం షాపులను అత్యధికంగా తగ్గించి స్వల్పంగా ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో కోడూరు పట్టణంలో మూడు మద్యం షాపులు ఇస్తే ఒక బారుకు అనుమతి ఇచ్చింది దీంతోపాటు మద్యం షాపులకు ఉదయం 10 నుంచి 11 లోపు బార్లకు,10 గంటలకు తెరచి విక్రయించేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిసింది.అయితే మద్యం దుకాణాల్లో 21 సంవత్సరం దాటిన మేజర్ వ్యక్తులకు మాత్రమే ఒక రోజుకు మూడు బాటిల్లు తప్ప అంతకుమించి అధిక బాటిల్లు విక్రయించరాదు ఇదే ప్రకారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9:30,10 లోపు షాపులు కూడా మూయాల్సి ఉంది. అయితే ఈ పట్టణంలో ఉదయం ఎనిమిది గంటలకే దుకాణాలు తెరిచి రాత్రి 11 గంటల వరకు ఎడతెరిపి లేకుండా విక్రయి స్తున్నట్లు తెలుస్తుంది. దీనంతటికీ సారా పోలీసులు అండే ఉన్నట్లు తెలుస్తుంది.ఆ శాఖ వారు వీటిని నిషేదించాల్సింది పోయి,మామూళ్ల మత్తులో జోగుతున్నారు ఇటీవల గత రెండు రోజుల నుంచి బయట విక్రయిస్తున్న బెల్టు షాపులపై కూడా దాడులు జరిపి వందల బాటిల్లను,వేల రూపాయల నగదును కూడా స్వాధీనం చేసుకుని అక్రమ విక్రయిదారులను వదిలేసినట్టు కూడా తెలుస్తుంది. గతంలో ప్రైవేటు షాపులు ఉన్న సమయాల్లో బహిర్గతంగా బెల్ట్ షాపులు కనిపించేవి అయితే ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాలను శాఖ వారె తుంగలో తొక్కి ఈ అక్రమ విక్రయాలకు రహస్య అనుమతులు ఇచ్చినట్లు కూడా తెలుస్తుంది.ప్రస్తుతం అన్నిచోట్ల ఫోన్ పేలు,గూగుల్ పేలు,అన్లైన్ పేమెంట్లు జరుగుతున్నాయి.ఇలాంటి పేమెంట్లు అధికంగా మద్యం షాపుల్లోనే జరగాల్సి ఉంది. అయితే వీటికి షాపుల్లో యజమానులు అలాంటివి లేవంటూ నగదు ఇస్తేనే బాటిల్లు ఇస్తామంటూ అధిక రేట్లకు అక్రమంగా విక్రయించే వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది.

# జెడ్‌హెచ్‌డీసీ భూముల పంపకాల్లో గోల్‌మాల్



ఓబులవారిపల్లె, జనవరి 23, ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలంలో చిన్నఓరం పాడు, పెద్దఓరంపాడులో ఉన్న జడ్‌హెచ్‌డీసీ భూముల పంపకాల్లో గందరగోళం నెలకొంది. చేసింది ఒకటి, చెప్పింది ఒకటి, పంపిణీ చేసింది మరొకటి అన్నట్లు అంతా మా ఇష్టం అనే పదాలకు నిలువెత్తు నిదర్శనంగా అయిన వారికి ఆకులు, కాని వారికి కంచంలో అన్న చందంగా ఎక్కడ భూ పంపిణీ మాయాజాలం గోల్ మాల్ జరుగుతున్నాయని చెప్పవచ్చు. కొన్ని తరాలుగా అనుభవిస్తున్న ప్రభుత్వ భూములు ఉమ్మడి కుటుంబాలు ఉన్న వారికి కూడా భూమి లేకుండా చదును చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న భూములు ఎకరా రెండు ఎకరాలు చొప్పున వేరుచేసి కొత్తగా నెంబర్లు సృష్టించి భూ పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. బినామీ పేర్లతో ఉన్న చోట మోటా నాయకులు రాజ కీయ పలుకుబడి ఉన్న వాటిని కనీసం టచ్ చేయకుండా ఎవరికి తెలియని భూము లను కూడా భూ పంపిణీకి సహకరిస్తున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఎటువంటి హక్కు లేని భూములు ఎంచక్కా బినామీ పేర్లతో పట్టాలు చేయించు కొని అగ్రవర్ణాల వారికి క్రయ విక్రయాలు జరిపినట్లు కూడా సమాచారం. రేషన్ కార్డు, ఆధార్‌కార్డు హక్కుగా తీసుకొని వేరే ప్రాంతాల వారిని గుర్తించి బినామీలను గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మండల కన్వీనర్ సాయి కిషోర్‌రెడ్డిని తహాసీల్దారు పుల్లారెడ్డిని హెచ్‌డీసీ భూములకు సంబంధించిన రైతులు, నిరుపేదలు కోరుతున్నారు.

### వైఎస్ఆర్ ఆసరాతో

# పొదుపు సంఘాల మహిళలకు బాసట

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

### 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం విడుదల చేసిన ముఖ్యమంత్రి

### జిల్లా వ్యాప్తంగా 24,948 స్వయం సహాయక సంఘాలకు రూ. 223,11 కోట్లు మంజూరు



రాయచోటి, జనవరి 23, ప్రభాత వార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం లక్షలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాలకు బాసటగా నిలిచిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం అనం తపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుండి 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం ఆర్థిక సాయం మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ల్యాప్‌టాప్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ హాలు వీసీ హాలు నుండి జేసీ పాల్గొన్నారు. మహిళలకు ఇచ్చినమాట ప్రకారం 11.04.2019 నాటికి పొదుపు సంఘాల మహిళల బ్యాంకుల్లో బకాయి పడిన రుణ మొత్తాన్ని వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా ప్రభుత్వమే 4 విడతలుగా వారి పొదుపు సంఘాల ఖాతాలకు జమ చేసే సహాయాన్ని ఈరోజు విడుదల చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా జిల్లాలోని 24,948 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,34,520 మంది వహిళలకు మంజూరైన రూ. 223,11 కోట్లు మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా అందించే ఆర్థిక సాయం స్వయం సంఘాల మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ఈ సాయం పొదుపు సంఘాల మహిళల జీవనోపాధికి బాటలు వేసి వారి ఆర్థిక ప్రగతికి ఆసరాగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఆర్ డిఎ సత్యనారాయణ, మహిళా సంఘాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న

# సర్వేయర్ రాజేంద్రను సస్పెండ్ చేయాలి



రాయచోటి, జనవరి 23, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా బి. కొత్తకోట మండలం గండువారిపల్లి పంచాయతీలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న సర్వేయర్ రాజేంద్రను సస్పెండ్ చేయాలని ఆ గ్రామ రైతులు, భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్య దర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ గండువారిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 271, 271-1, 272, 285లో ప్రభుత్వ సర్వేయర్‌గా ఉండే రాజేంద్ర నాలుగు ఎకరాల 50 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని తన తల్లి పేరు మీద 1బిని సృష్టించుకుని అక్రమంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అందు వలన ఆ స్థలంలో ఉండే చిన్న దేవాలయాలు, స్మశానికి సంబంధించిన స్థలం చింతచెట్లు, సంక్రాంతి పం డక్కి చేసుకునే కార్యక్రమాలకు స్థలం లేకుండా పోయింది. అందువలన గ్రామ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న సర్వేయర్ రాజేంద్రని వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వ స్థలాన్ని గ్రామస్తులకు ఉండేటట్లు జాయింట్ కలెక్టర్ వెంటనే చర్య తీసు కోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జాయింట్ కలెక్టర్ వెంటనే స్పం దించి గ్రామస్తులకు న్యాయం చేస్తామని సర్వేయర్‌పై విచారణ జరిపి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే కబ్జా చేస్తుంటే పైఅధికారులు సరైన చర్యలు తీసుకోకుండా ఉంటే ప్రభుత్వ స్థలాన్ని ఎవరు కాపాడతారని ప్రశ్నించారు. కంచె చేను మేసినట్టుగా రెవెన్యూ అధికారిగా ఉండే సర్వేయర్ రాజేంద్ర ఈ విధం గా చేయడం చట్ట విరుద్దమని, ప్రభుత్వ చట్టాన్ని ఉల్లంఘించిన సర్వేయర్ రాజేం ద్రను సస్పెండ్ చేయాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో గండువారిపల్లి రైతులు సుదర్శన్, చంద్రమోహన్, భాస్కర్, కె.రమణ, పి. శ్రీరాములు, పి. లక్ష్మి నారా యణ, జి. రామకృష్ణ, బి. రామకృష్ణ పాల్గొన్నారు.

# స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు

## సెక్టార్ పోలీసు ఆఫీసర్లకు 3వవిడత శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్






కడప క్రైం, జనవరి 23, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్ కు 3వ విడత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మంగళ వారం స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సెక్టార్ పోలీసు అధికారి ఇంతకు మునుపు జరిగిన ఎన్నికలలో ఏదైనా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎలక్షన్ సంబంధిత గొడవలు, కొట్లా టలు, ఎన్నికల మెటీరియల్ ధ్వంసం చేసిన ఘటనలు, ఎన్నికల అధికా రులపై దాడులు, ఏకపక్షంగా ఎన్నికలు జరిగిన ప్రదేశాలు లేదా ఎన్నికలలో ఓటర్ల ను భయభ్రాంతులకు గురి చేసి వారిని ఓటింగ్‌లో పాల్గొనకుండా చేసిన సంఘ టన లు ఉంటే వాటిని గుర్తించాలని ఆదేశించారు. అలాంటి సంఘటనలకు పాల్ప డిన వారిని గుర్తించి సెక్టార్ ఆఫీసర్/సెక్టార్ మెజిస్ట్రేట్‌కు దుర్బలమైన ప్రదేశాలను గుర్తిం చడంలో సహాయాధికారిగా ఉండాలన్నారు. సెక్టార్ ఆఫీసర్/ సెక్టార్ మెజి స్ట్రేట్, సెక్టారు మ్యాప్, రెవెన్యూ మ్యాప్ తయారు చేయునప్పుడు వారికి పోలీసు సెక్టార్ ఆఫీసరు సహాయ పడాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముఖ్యమైన సమస్యా త్మక పోలింగ్ స్టేషన్లు, గ్రామాలను సెక్టారు మెజిస్ట్రేట్, సెక్టార్ ఆఫీసర్స్ క్రమం తప్ప కుండా సందర్శించి ఎన్నికలకు సంబంధించిన ముఖ్య విషయాలపై సమా చారం సేకరించి పై అధికారులకు తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థ ను మెరుగుపరుచుకొని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తిం చి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో తుపా కుల లైసెన్సులను పరిశీలించాలన్నారు. సమిష్టి కృషి సమన్వయంతో మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణాను నియంత్రించాలని తరచూ కార్డన్ సెర్చ్ నిర్వహించాలన్నారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని వాహ నాల తనిఖీ ముమ్మ రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా పలువురు పోలీసు అధికారులు ఉపన్యసించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, నోడల్ పోలీసు అధికారులు, సీఐలు, నియోజకవర్గాల వారీగా సెక్టార్ పోలీసు అధికారులు, ఎస్‌బీ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు పాటించండి

కడప సర్కిల్ ఎస్ఈ ఆపరేషన్స్ ఎస్. రమణ

2లో

## ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి సహకరించండి

డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

3లో

## 25న వెనుకబడిన సమూహాల కోసం డిజిటల్ అభివృద్ధిపై సెమినార్

కడప జనవరి 23, ప్రభాతవార్త

ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్, కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో తాళ్లపాక అన్నమాచార్య సెనెట్ హాల్లో ఈనెల 25వ తేది " ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వెనుకబడిన సమూహాల కోసం డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంక్షేమ చర్యలు " అనే అంశంపై ఒక రోజు సెమినార్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని నిర్వాహకులు ఐక్యు ఏసి సంచాలకులు డాక్టర్ సుబ్రమణ్యం శర్మ, సిడిసిడీన్ ఆచార్య రఘుబాబు తెలిపారు. ముఖ్య అతిథి గా వై వి యు వైస్ చాన్సిలర్ ఆచార్య చింతా సుధాకర్, విశిష్ట అతిథులుగా కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్ రఘు నాథరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సెమినార్ కు వక్తలుగా యూని వర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొ .ఎల్.సి. మల్లయ్య, తమిళ నాడు, తిరుచిరాపల్లి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పి. కృష్ణ తేజ రానున్నారని వివరించారు. యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష-శ్రీరామరక్ష

### మాచుపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి విజయభాస్కర్ రెడ్డి

సిద్ధవటం,జనవరి 23,ప్రభాతవార్త:



మండలంలోని మాచుపల్లి గ్రామ సచివాలయం ప్రాంగణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గుర్తించిన పేషంట్లకు రెండో విడత జగనన్న సురక్ష కార్యక్రమంలో దీర్ఘ కాలిక వ్యాధులు, బీపీ,షుగర్,నేత్ర పరీక్షలు,చేయించి మందు బిల్లలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయభాస్కర్ రెడ్డి వైద్యులను సంప్రదించి బిపి పరీక్షలు చేయించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవానికి వైద్యం అందే విధంగా స్పెషా లిస్ట్ వైద్యులను నియమించి వైద్యసేవలు అందించడం జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందని గ్రామాల్లో వైద్య సేవలు అందించడం ద్వారా సమ్మకం కలుగు తుందని ఇటువంటి వైద్య సేవలు పట్ల గ్రామ ప్రజలు ఆసక్తి చూపుతున్నరన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరికి శ్రీరామరక్ష అని జిల్లా కేంద్రంలో వైద్యుని సంప్రదించాలంటే 300రూపాయలు ఫీజు తీసుకుంటున్నారని పేదవానికి వైద్యం అందే విధంగా మా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్ష పాతి అని గ్రామాల్లో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడిందని దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వృద్ధులు ఎంతో ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి

### తెలుగు యువత మాజీ అధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య

సిద్ధవటం,జనవరి 23,ప్రభాతవార్త:



అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలి పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తానని టిడిపి ఉమ్మడి కడప జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్పంచులకు నిధులు రాక గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని పలు గ్రామాల్లో నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందన్నారు. పోరాటాల వలన ప్రభుత్వం రెండు తపాలుగా 900 కోట్లు నిధులు విడుదల చేసిందని తెలిపారు.ఆయన సేవలను గుర్తించిన టిడిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ సంఘం పంచాయతీరాజ్ రాష్ట్ర ఛాంబర్ అధ్యక్షులు వైబివి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో కుప్పాల వెంకట సుబ్బయ్యను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం తధ్యమని తెలిపారు.

## బహుభాషాకోవిదులు వావిలి కొలను, రాళ్లపల్లి

బద్వేలు, జనవరి23 ప్రభాతవార్త

బహుభాషా కో విధులు వావిలి కొలను, రాళ్లపల్లి అనంత క్రిష్ణ శర్మ నేటి తరానికి ఎంతో ఆదర్శమూర్తి అని రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు పేర్కొన్నారు. గోపవరం మొల్లమందిరంలో వారి జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్లపల్ల అనంతకృష్ణశర్మ రాయలసీమలోని అనంతపురం జిల్లా రాళ్లపల్లి గ్రామంలో జన్మించి సాహిత్య సంగీత రంగాలలో అవిరాళ కృషిచేసి ఎన్నో ఖండ కావ్యాలు రచించి సద్విమర్శకులుగా పేరు గడించారన్నారు. సాహిత్యంతో సంగీ తాన్ని మిళితం చేసి అద్భుతమైన రాగాలకు తన గానామృతంతో శ్రోతలను సమ్మోహితులను చేశారన్నారు. ఆంధ్ర వాల్మికి వావికొలను సుబ్బారావు గ్రాంథిక వాదిగా ధర్మ సమాజాన్ని స్థాపించడమే కాకుండా భక్తి సంజీవని అనే మాసపత్రిక సంపాదకులుగా వ్యవహరించారు. ఒంటిమిట్ట ఆలయం గురించి కృషి చేసిన సుబ్బారావు, రామాయణానికి విష్ణువ్యాఖ్యతో మందిరం అనే అద్భుత గ్రం థాన్ని రచించా రన్నారు. కార్యక్రమంలో పీఠం సభ్యులు మనోజ్, లక్ష్మణ్, శ్రీను, శివ, సుబ్బారెడ్డి అయ్యవారయ్య, చెంచయ్య, ప్రియ, కశినాథ్ బెహార్, పాల్గొన్నారు.

## 20 మద్యం బాటిళ్లు స్వాధీనం...ఇరువురిపై కేసు నమోదు

సంబేపల్లె, జనవరి 23, ప్రభాతవార్త



సంబేపల్లి కస్పా పాండు రాజుల బండవీధిలో అక్రమంగా బ్లాకులో అమ్ముతున్న 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఇరువురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. 180 మి.లీ లిక్కర్ బాటిళ్లు అమ్ముతుండగా వారిని అదుపులోకి తీసుకొని 20 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. బ్లాక్‌లో మద్యం అమ్మినా, కొన్నా నేరమేనని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దర్యాప్తు కమిటీని అడ్డుకున్న అగస్టీన్ రాజు అనుచరులు

జమ్మలమడుగు, జనవరి 23, ప్రభాతవార్త



జమ్మలమడుగులోని సీఎస్ఐ క్యాంబెల్ ఆసుపత్రి ప్రస్తుత మెడికల్ సూప రింటెండెంట్‌గా ఉన్న డా.అగస్టిన్‌రాజ్‌పై వచ్చిన పలు ఆరోపణలపై సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ బిషప్‌చే నియమించబడిన ఒక దర్యాప్తు కమిటీని డా.అనుచర వర్గం అడ్డుకున్న సంఘటన మంగళవారం స్థానిక ఆసుపత్రి వద్ద చోటు చేసుకుంది. డా.అగస్టిన్ విధి నిర్వహణలో కొన్ని అవకతవకలకు పాల్పడు తున్నాడనే ఆరోపణలపై వాస్తవాలను తెలుసుకొనుటకు రాయలసీమ డయాసిస్ సెంట్రల్ కమిటీ అధికారులు నిజనిర్ధారణ దర్యాప్తు కమిటీని నియమించిం దన్నారు. ఆరోపణలు రుజువైతే అగస్టిన్‌ను విధుల నుంచి తొలగించి సీఎస్ఐ క్యాంబెల్ ఆసుపత్రి నిర్వహణకు సత్వర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడతా రని విశ్వసనీయ సమాచారం. ఈ సమయంలో డా.అగస్టిన్ తన ఉనికిని, పదవి ని కాపాడుకోవడానికి తన చుట్టూ కొంత మంది సేవకులను పెట్టుకొని అడ్డుకున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా అగస్టిన్‌పై ఇలాంటి ఆరోపణలు రావడం, అడ్డుకోవడం చూస్తుంటే ఆసుపత్రిలోపల ఎలాంటి మతలబు జరిగిందో అనే చర్చ మాత్రం ప్రజల్లో బలంగా వినపడుతోంది.

## లోకేష్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

కడప వైద్యవిభాగం, జనవరి 23, ప్రభాతవార్త



నగరంలో పట్టణ జీవనోపాధి నిరాశ్రయుల ప్రేమాలయం రిమ్స్ వద్ద ఇంద్రానగర్‌లో పద్మావతి వృద్ధాశ్రమంలో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు, బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు కత్తి రవీంద్ర, పరిటాల వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవి రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి నిరాశ్రయులకు పంచిపెట్టారు. అనంతరం నిరా శ్రయులకు అన్నదాన కార్యక్రమం పంచిపెట్టారు. కత్తి రవీంద్ర, పరిటాల రమణ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమన్నారు. సీఎం జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, శివకొండారెడ్డి, రవి శంకర్ రెడ్డి, పుత్తా వెంకట సుబ్బారెడ్డి, జిలాన్ బాషా, టీడీపీ నాయకులు రెడ్డయ్య యాదవ్, టీడీపీ మహిళా నాయకురాలు మాలినబీ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు పాటించండి

కడప కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త



ఇంధన పొదుపు ఆవశ్యకతను గురించి ఏపీఎస్‌పీడీసీఎల్ కడప సర్కిల్ ఎస్ఈ ఆపరేషన్స్ ఎస్. రమణ వివరించారు. ఫ్రిజ్, ఏసీ, వాషింగ్ మిషన్, గీజర్ వంటి పరికరాలకు భారత్‌లో విద్యుత్తు డిమాండ్ ఎలా పెరుగుతుందో తదనుగుణంగా ఉత్పత్తిని జోడించడం లేదని చెప్పారు. విద్యుత్తు కోతలు సృష్టిస్తోందన్నారు. మంగళవారం కడప శ్రీనివాస రెసిడెన్సీలో స్టాండర్డ్స్ లేబులింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్య పన్నులు, జేటీ కమిషనర్ డా.కల్పన మాట్లాడుతూ ఏపీ అంతటా సుమారు 10 ఎస్అండ్ఎల్ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఇప్పుడు భారత్‌లో 35 స్టార్ రేటెడ్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని సేల్స్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ అవగాహన కల్పిస్తోందని చెప్పారు. అన్ని రిటైలర్స్, డిస్ట్రిబ్యూటర్లు శక్తిని ఆదా చేయడానికి విద్యుత్తు బిల్లు లను తగ్గించడానికి స్టార్ రేటెడ్ ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలన్నారు. స్టేట్ ఎనర్జీకన్సర్వేషన్ మిషన్ డీఈఈఈ వి.పద్మజ మాట్లాడుతూ ఏపీఎస్ఈసీఎం కార్యకలాపాల గురించి బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియన్సీ మద్దతుతో వివిధ కార్యకలాపాలను ఎలా అమలు చేస్తున్నారో వివరించారు. ప్రోగ్రాం ఆర్గనైజర్ డా.జి. సుబ్రమణ్యం, వెంకట్‌రామన్ విద్యుత్తు పొదుపు ఆవశ్యకతను, విద్యుత్తు బిల్లులను తగ్గించడానికి స్టాండర్డ్స్ అండ్ లేబు లింగ్ ప్రోగ్రాంలు ఎలా సహాయ పడతాయో, ఎస్అండ్ఎల్ ప్రోగ్రాం అమలు ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చని వివరించారు. భారతదేశంలో కేవలం ఎస్అండ్ఎల్ ప్రోగ్రాంను అమలు చేయడం ద్వారా భారతదేశం సంవత్సరంలో రూ.42,250 కోట్లు భారతదేశంలో 57మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను ఆదా చేసిందని తెలిపారు.

## మహోన్నత నాయకుడు సుభాష్ చంద్రబోస్

కడప ఎడ్యుకేషన్, జనవరి 23, ప్రభాతవార్త



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఏఐఎఫ్‌బి ఆల్ ఇండియా యూత్ లీగ్ (ఏఐవైఎల్) అఖిల భారత విద్యార్థి బ్లాక్ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆల్‌ఇండియా విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ దేశంలో నేటి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానంతో ముం దుకు వెళ్లాలని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నాకు రక్తాన్ని ఇవ్వండి దేశానికి స్వాతంత్ర్యం ఇస్తానని ఎంతో గొప్ప సందేశం ఇచ్చిన మహోన్నతమైన నాయకుడన్నారు. దేశం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన గొప్ప త్యాగధనుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ గర్ల్స్ కన్వీనర్ వరలక్ష్మి, వినోద్, సోమ శేఖర్, అంజలి, లక్ష్మి, శిరీష, మానస పాల్గొన్నారు.

## జనసేనలో 40 కుటుంబాలు చేరిక

దువ్వూరు, జనవరి 23, ప్రభాతవార్త



మండల పరిధిలోని మూడిండ్లపల్లె, గరుగు గ్రామాల నుంచి మంగళవారం జనసేనలో 40 కుటుంబాలు చేరినట్లు జనసేన నాయ కుడు లక్ష్మీనరసయ్య తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆశయాల మేరకు మండలంలో జన సేన ను బలోపేతం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ విజయవాడలో పార్టీలో చేరిన తరువాత మండలంలోని కాన గూడూరు, ప్రస్తుతం మూడిండ్లపల్లెలో ప్రస్తుతం జనసేన బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో జనసేన పార్టీ ఉండేలా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు జయరాం, ప్రసాద్, ఏసయ్య, చంద్ర, వెంకట సుబ్బయ్య, వెంకట స్వామి పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ఓబులవారిపల్లె, జనవరి 23, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లె గ్రామంలో ముక్కా రూపా నందరెడ్డి స్వగృహంలో ఆయన తనయుడు సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. అన్ని విధాలా టీడీపీ శ్రేణులు నూతన ఉత్సాహం, ఉత్తేజం సంతరించుకుంది. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు పొన్నా టి వాసు దేవరెడ్డి, శివయ్యనాయుడు, శంకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

దువ్వూరు, జనవరి 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరులో సుధాకర్(35) అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సుధాకర్ గ్రామంలో కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని అప్పులు చేసి పంటలు వేశాడు. నష్టం రావడంతో అప్పుల బాధ తాళలేక ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీని వాసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రి తరలించి మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## డాక్టర్ ఈసీ గంగిరెడ్డి సేవలు చిరస్మరణీయం

పులివెందుల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త

వైద్యవృత్తితో ఎందరో ప్రాణాలు నిలబెట్టిన డాక్టర్ ఈసీ గంగిరెడ్డి సేవలు చిరస్మరణీయం అని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు అన్నారు. డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతిని మంగళవారం పులివెందులలోని పాత ఎమ్మెల్యే డాక్టర్ వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. కేకు కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నగరిగుట్టలోని నిరా శ్రయుల కేంద్రం లోను కేకు కత్తిరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, జేసీఎస్ ఇన్‌ఛార్జిలు చంద్రమౌళి, కిషోర్, కౌన్సిలర్లు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, కోఆప్షన్ చంద్రమౌళి పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమం తెదేపాతోనే సాధ్యం

### – రాజంపేట టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్



రామాపురం, జనవరి 23, ప్రభాతవార్త

బీసీల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని రాజంపేట టీడీపీ పార్ల మెంటు బీసీ సెల్ అధ్యక్షుడు సురేం ద్ర యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా అన్నారు. మండలంలోని గౌతం స్కూలు ప్రాంగణంలో మంగళవారం రాయ చోటి టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ సభ కార్యక్రమాన్ని నిర్వహిం చా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ సీఎం ఎన్టీ ఆర్ బీసీలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించారని వారు కొనియాడారు. నారా లోకేష్ పుట్టిన రోజు సంద ర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు దివ్య కుమార్‌రెడ్డి, రాయచోటి టీడీపీ బీసీ అధ్యక్షులు వాసు, రామాపురం మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణ గౌడ్, మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా, ఆజాం, షంషీర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగ భూషణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పి.మహేష్, టీడీపీ నాయకులు బి.వెం కటరామిరెడ్డి, సురేంద్ర, హరిప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



రాయచోటి, జనవరి 23, ప్రభాత వార్త :

రక్తదానం ప్రాణదానంతో సమానమని సాంఘీక సంక్షేమశాఖ ఉప సంచాలకులు జాకీర్ హుస్సేన్ అన్నారు. రాయచోటి పట్టణం ప్రభు త్వ ఆసుపత్రిలో మంగళవారం సామాజిక సమతా సంకల్పం కార్య క్రమంలో సాంఘీక సంక్షేమ అధికారులు ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. సమా జంలోని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసి నట్లు అవుతుంది. ప్రమాదంలో గాయపడ్డ వారికి ఆపరేషన్ చేసుకునే వారికి పలు సందర్భాల్లో రక్తం అవసరం పడుతుందని, అలాంటి సమయంలో వారికి అవసం`మైన రక్తం ఇవ్వడం వల్ల ప్రాణాన్ని కాపాడినట్లున్నారు. కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూ రఘు రామయ్య మాట్లాడుతూ రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన, చైత న్యం కల్పించాలని కోరారు. ఈ శిబిరంలో వార్డెన్లు మాధవీలత, శ్రీని వాసులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం జోడయాత్ర విజయవంతం చేయండి

### – సంఘ సేవకులు సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జనవరి 23, ప్రభాతవార్త



మోచంపేటలోని రాజ్‌ఖాన్‌భాగ్ మసీదు వద్ద ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముస్లిం జోడో యాత్రలో మంగళవారం సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పాల్గొని మాట్లా డుతూ మోచంపేట నుంచి ఏడురోడ్ల కూడలి మసీదు, గుంత బజార్ మసీదుల నుంచి ముస్లిం జోడో యాత్ర జరపడం ముస్లిం మైనార్టీ లకు అవగాహన కల్పించే లక్ష్యంగా ముస్లిం ఐక్య వేదిక జోడో యాత్ర ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామమన్నారు. ఈ ముస్లిం జూడో యాత్ర విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు జియావుద్దీన్, రెహ్మాన్, సయ్యద్ సలావుద్దీన్, ప్రెసిడెంట్ సయ్యద్ జాఫర్ అలీ, వైఎస్ ప్రెసిడెంట్, బాజీ షేక్, షేక్ సలీం, సెకరెత్రరి అబుల్ కలాం, జాయింట్ సెక్ర టరీ, ఖలీలుల్లా, సయ్యద్ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం జగన్

### ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 23, ప్రభాతవార్త



ప్రతిపక్ష నేతగా చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళల రుణాలు నాలుగు విడతలుగా మాఫీ చేస్తానని ఇచ్చిన హామీని నేటితో పూర్తిగా నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కు తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవణంలో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నాలుగో విడత రుణమాఫి చేస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రుణ మాఫి చేస్తానని చెప్పిన హామీని పూర్తిగా నెరవేర్చారన్నారు. మహిళలకు తీసుకున్న రుణానికి వడ్డీ కూడ ప్రభుత్వమే చెల్లించిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 98 శాతం అమలుచేశారని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పధకాలు అందితేనే తిరిగి వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, మెప్మా శాఖ అధికారిణి కెజియాజాస్మిన్‌తో పాటు కౌన్సిలర్లు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు నవసమాజ్ నిర్మాణ ర్యాలీ

ప్రొద్దుటూరు, జనవరి 23, ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో యువతను సన్మార్గంలో నడిచేలా యువతను చైతన్య వంతం చేసే దిశగా జనవరి 24వ తేది బుధ వారం రోజున నిర్వహించే భారీ ర్యాలీలో సమాజ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని గురుదేవ్ రామ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జీవనజ్యోతి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను తొలగించి యువత సన్మార్గంలో నడిచే విధంగా చైతన్య పరచాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం, త్రిబుల్‌రైడింగ్ యువత నడుస్తుందని తెలిపారు. అలాంటి యువతకు సన్మార్గంలో నడిపే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ప్రధాన మైందని తెలిపారు. విద్యాసంస్థల పాత్ర, సమాజంలోని ఒడిదుడుకులపై ఎలా అధిగమించాలన్న దానిపై యువతను చైతన్యం చేయాల్సిన అవసరం ఉంద న్నారు. సమాజ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు ర్యాలీలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## ముస్లింలపై ప్రవీణ్ వ్యాఖ్యలు అర్థరహితం

### మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజామొహీద్దీన్

ప్రొద్దుటూరు, జనవరి 23, ప్రభాతవార్త



ముస్లిం సోదరులపై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం ప్రొద్దుటూరు నియోజికవర్గం టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డికి తగదని మున్సిపల్ వైస్ చైర్మెన్ సీయస్ ఖాజామొహీద్దీన్ మండి పడ్డారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం 12వ వార్డుకు మహబుబ్ బాషా అనే వ్యక్తి 2016లో 32మందిపై ఐపి దాఖలు చేశారన్నారు. అలాంటి వ్యక్తిని అప్పు చెల్లించాలని గాంధీ రోడ్ మహబుబ్ బాషా ను టిడిపి నాయకుడు తిప్పిరెడ్డిపల్లె దస్తగిరి వారి అనుచరులు ద్విచక్ర వాహనా లపై కొత్తబస్టాండ్ సమీపంలో తీసుకెళ్లి దుర్భాషలాడుతూ దాడి చేశారన్నారు. విషయం తెలుసుకున్న మహబుబ్‌బాషా సోదరుడు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదుమేరకు పోలీసులు తిప్పిరెడ్డిపల్లె దస్తగిరి అనుచరులపై కిడ్నాప్ కేసు నమోదు చేశారన్నారు. దీనిపై రాద్ధాంతం చేస్తూ టిడిపి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి స్టేషన్‌లో భైఠాయించి ముస్లింలపై అసభ్యకర పదజా లంతో దూషించడంపై ఆయన మండిపడ్డారు. మున్సిపల్ సమావేశంలో ముస్లిం కౌన్సిలర్లమైన మేము క్షణికావేశయంలో జరిగిన సంఘ టనను పదేపదే ప్రచారం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యుల సమస్యలపై స్పందించే ఎమ్మెల్యే రాచమల్లుపై పదేపదే విశ ప్రచారానికి దిగడాన్ని ఆయన తప్పు పట్టారు. ప్రవీణ్‌రెడ్డి మాట్లాడిన మాటల్లో నీటి, నిజాయితీ ఉందా అని ప్రశ్నించారు. త్వరలోనే ముస్లిం సోదరులు ఓట్ల రూపంలో ప్రవీణ్‌కు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. సమావేశంలో బాధితుడు మహబుబ్ బాష పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం అన్యాయం : టిడిపి

ప్రొద్దుటూరు, జనవరి 23, ప్రభాతవార్త



ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయించడం వైసిపి నేతలకు అలవాటుగా మారిందని టిడిపి అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా తెలిపారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ నాకు డబ్బులు ఇవ్వవలసిన వారితో మాట పెరిగి, స్టేషన్ వెళ్లగా అక్కడ వాదోపవాదాలు నేపథ్యంలో ఎమ్మెల్యే తన అధికారం ఉపయోగించుకొని ఆదివారం కిడ్నాప్ కేసులో నన్ను నా కొడుకొని దోషులుగా చేర్చడం అన్యాయం అన్నారు. రాత్రి 2గంటల వరకు ఒకటికి నాలుగుసార్లు కేసు మార్చి రాయించి అక్రమంగా మమ్ములను అరెస్ట్ చేశారన్నారు. జడ్జి మమ్ములను మాకు జరిగిన అన్యాయం చూసి బెయిల్ మంజూరు చేశారన్నారు. అనంతరం జబీవుల్లా మాట్లాడుతూ ప్రొద్దుటూరులో పరిస్థితులు ముందు ఎన్నడులేని విధంగా దిగజారి పోయా యన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు హయాంలో ఏమి అభివృద్ధి జరగలేదన్నారు. రాజకీయాలు వద్దనుకున్నాననీ, కానీ వైసిపి అరాచకాలు, దుర్మార్గాలు చూసి మరళా రాజకీయాలలోకి వచ్చానన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తుందని, తర్వాత వైసిపి నాయకులు తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపి నాయకులు తాటి శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

## క్రీడాకారుడు దేవేంద్రకు ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు, జనవరి 23, ప్రభాతవార్త



అంతర్జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ క్రీడకు ఎంపికైన కడప జిల్లాకు చెందిన దేరంగుల దేవేంద్రకు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడప జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన దేవేంద్రను ఆయన అభినందించారు. అసోసియేషన్‌లోని సభ్యులంతా దేవేంద్రను అభినందించారు. 2024 సంవత్సరం మార్చిలో రెండు, మూడవ తేదీలలో ఢిల్లీలో జరగబోయే అంతర్జాతీయ వరల్డ్ కప్ షూటింగ్‌బాల్ క్రీడలో పాల్గొంటున్నట్లు తెలిపారు. దేవేంద్రను అభినందించిన వారిలో జిల్లా సెక్రటరీ అనిల్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు శివారెడ్డి ఉన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

వీరబల్లి, జనవరి 23, ప్రభాత వార్త :



వీరబల్లి మండలంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి బాణ సంచా కాల్చి అభిమా నుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి భవిష్యత్తు నాయకులు అని కొనియాడారు. కార్యకర్తలను ఎటువంటి కష్టం వచ్చినా భరోసా ఇచ్చి ఆదుకుంటున్న యువనే అన్నారు. కార్యక్రమంలో తుమ్మల రమేష్, వెంకటేష్ నాయుడు, అంజి, గిరిబాబు, కిషోర్, భాస్కర్, రామచంద్ర, హరి, జయచంద్రరెడ్డి, శేఖర్, మురళిరెడ్డి పాల్గొన్నారు.

## నారా లోకేష్ మరిన్ని పదవులు చేపట్టాలి

గాలివీడు, జనవరి 23(ప్రభాతవార్త):



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరిన్ని పదవులు చేపట్టాలని మాజీ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి కొనియాడారు. లోకేష్ జన్మదినం పురస్కరించుకొని గాలివీడు మండల కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలను ప్రత్యేకంగా తెలుసు కోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల కిలో మీటర్లకు పైగా పాదయాత్ర చేసిన వ్యక్తి అని కొనియాడారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో పార్టీ అధికా రంలోకి తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడని తెలిపారు. అనంతరం మిట్టపల్లి వెంకటరమణారెడ్డి అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూలికుంట సర్పంచ్ పార్థసారథి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు చిన్నపరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, సుబ్బా రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, టీడీపీ నాయకులు శ్రీకాం త్‌రెడ్డి, నాగేశ్వరరావు, రాఘవులు, వీరారెడ్డి, డాక్టర్ రామచంద్రారెడ్డి, బండి అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి : బీటిఎ

వీరబల్లి, జనవరి 23, ప్రభాత వార్త :

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బిటిఎ నాయకులతో కలిసి వీరబల్లి మండల ఉప తహశీల్దార్ ఎం. నారాయణరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన మూడు దశల పోరాటంలో భాగంగా తొలి దశలో మండల కేంద్రాలలో నిరసనలు, అధికారులకు వినతి పత్రాలు సమర్పించడంలో భాగంగా ఈరోజు ఉప తహశీల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. డిఎస్సీ 2003 టీచర్లకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పాత పెన్షన్ నిబంధనలు వర్తింపజేయాలని వినతి పత్రంలో వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిటిఎ వీరబల్లి మండల అధ్యక్షుడు ఎస్. ఇర్షాద్, అన్నమయ్య జిల్లా ట్రెజరర్ గోపాల్‌దాస్, రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమ త్యాగశీలి నేతాజీ చిరస్మరణీయుడు



బి.కొత్తకోట, జనవరి 23, ప్రభాతవార్త:

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పలుమార్లు జైలుకెళ్లిన త్యాగశీలి ఆజాద్ హింద్ ఫౌజ్ సృష్టికర్త నేతాజీ చిరస్మరణీయుడని ఎన్.కృష్ణారెడ్డి కొనియాడారు. మంగళవారం బి.కొత్తకోట నగర పంచాయతీలోని వాకర్స్ ప్రాంగణంలో నేతాజీ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేతాజీ యావత్ భారతావనికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచి దేశ స్వాతంత్ర్యం కోసం 11 సార్లు జైలుకెళ్లి దేశ విదేశాల్లో ఉన్న దాదాపు 40 వేల మందితో ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. నేటి యువతకు ఆయన చేసిన సేవలు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో నాగభూషణం, సకల ప్రభాకర్, ఓలేటి ప్రసాద్, కె.ఈశ్వరప్ప, రాజశేఖర్, మేడా సత్యనారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

### అమరనాథ్‌చే పట్టణంలో భారీ వాహన ర్యాలీ

మదనపల్లె, జనవరి 23 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కె.అమరనాథ్ పట్టణంలో భారీ వాహన ర్యాలీ నిర్వహించి శ్రీక్రిష్ణదేవ రాయుల సర్కిల్‌లో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. తొలుత ఎన్‌టీఆర్ సర్కిల్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహానికి పాలాభిషేకం చేసి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పేదలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బెంగుళూరుకు చెందిన పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు అమరనాథ్ మాట్లాడుతూ నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు వందేళ్ళపాటు జరుపుకోవాలని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటికి శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు, ఆంజినేయుల విగ్రహాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రాయల్‌గణి, నాని, మహిళలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులుగా శేషా చలపతినాయుడు

మదనపల్లె, జనవరి 23 ప్రభాతవార్త:



రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులుగా మదనపల్లె నియోజకవర్గానికి చెందిన జన్నే శేషాచలపతినాయుడు నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బిసి కమీషన్ నుండి మంగళవారం ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్ళుగా తన సతీమణి జన్నే కిరన్‌మయి రాష్ట్ర పాల ఏకరి సంఘం డైరెక్టర్‌గా కొనసాగుతున్నారన్నారు. తనకు ఎంతో కీలకమైన రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, పులిచెర్ల జడ్పిటిసి మురళీధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. బిసిసెల్ సభ్యులుగా శేషాచలపతినాయుడు నియామకం అయినందుకు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు.

## ఎంఎన్ఆర్ గార్డెన్స్ అధినేత కృష్ణారెడ్డి పార్థివదేహానికి నివాళి

పీలేరు, జనవరి 23 ప్రభాతవార్తః



పట్టణంలోని తిరుపతి రోడ్డు మార్గంలో గల ఎంఎన్ఆర్ గార్డెన్స్ అదినేత మోపురం కృష్ణారెడ్డి ఆదివారం ఆకస్మికంగా మతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మంగళవారం ఉదయం తిరుపతిరోడ్డులోని జర్నలిస్టు కాలనీలో వారిస్వగహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట వైకాప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు

పీలేరు, జనవరి 23ప్రభాతవార్తః



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు తెదేపా కార్యాలయం ఆవరణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెదేపా శ్రేణులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కేకు కట్‌చేసి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడుగా తాత గారి ఆశయ సాదనే లక్ష్యంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడిగా అడుగులు వేయాలన్నారు. అనంతరం లోకేష్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలి, జై లోకేష్, జైజై లోకేష్ అంటూ నినాదాలు చేశారు.

## పల్లెల్లో వైద్యం ప్రగతికి చేరువ

### జిల్లా పరిశీలకులు డాక్టర్ ఉషశ్రీ

పీలేరు, జనవరి 23ప్రభాతవార్తః



పల్లె ప్రజలకు అందుతున్న ఆధునిక వైద్యవిధానాలు ప్రజలందరికి తెలిసేలా చేసే బాధ్యత మనందరిది అని జిల్లా వ్యాధినిరోధక టీకాల నిర్వహణ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. మంగళవారం పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గూడరేవుపల్లెలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష 2 కార్యక్రమాన్ని డిఐఒ డాక్టర్ ఉషశ్రీ పరిశీలించి అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య సమస్యకు పరిష్కారం జగనన్న సురక్ష2 ఈవిషయం గ్రామీణులకు మీద్వారా తెలియజేయాలని సూచించారు. గూడరేవుపల్లె సచివాలయం నందు మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈక్యాంప్‌కు 314మంది ఔట్‌పేషెంట్లు పాల్గొన్నారు. రూ.25లక్షలు ఉచిత వైద్యసేవలు పొందుటకు అవకాశం గల 311 ఆరోగ్యశ్రీ కార్డులను పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ, వైద్యులు హరీష్‌రెడ్డి, శ్రీనివాసనాయక్, దీప, రమేష్‌రెడ్డి, ఎంపీడీఒ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపిహెచ్ఈఒ శ్రీనివాసులు, కష్ణయ్యలు ఆరోగ్యశ్రీ టీం లీటర్ రూప్‌కుమార్, గూడరేవుపల్లె సర్పంచి దండు జగన్‌మోహన్ రెడ్డి, జాండ్ల సర్పంచి శ్రీలిమ, ఎంపీటీసీ కష్ణమ్మ, పంచాయతీ కార్యదర్శి మైసర్, సచివాలయ, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసి సంస్థ అభివృద్ధికి సహకరించాలి

### డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

మదనపల్లె, జనవరి 23 ప్రభాతవార్త :



ఆర్టీసి సంస్థ అభివృద్ధికి డ్రైవర్లు, కండెక్టర్లు సహకరించాలని మదనపల్లె వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆర్టీసి రోడ్లు భద్రతా వారోత్సవాల సందర్భంగా మంగళవారం డిపో ప్రాంగణంలో గేటు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి మెయింటెన్స్‌లో భాగంగా డ్రైవర్స్ తీసుకొచ్చిన అర్జీలను తప్పనిసరిగా అటెండ్ చేసి మళ్లి డ్రైవర్స్‌కు తెలియజేయాలని సూచించడం జరిగిందన్నారు. కెఎంపిఎల్ 5.43 వచ్చినందుకు డ్రైవర్లు, గ్యారేజి సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు. ఓఆర్ 72.50 వచ్చినందుకు డ్రైవర్లు, కండెక్టర్లను అభినందించామన్నారు. ఈనెల 24న డయిల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్టీసి బస్సుల వల్ల కలిగే ఇబ్బందులు, సమస్యలు, ఆదాయం పెంచేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఫిర్యాదుదారులు 9959225676 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అధికారంలోకి రాబోయేది టిడిపినే

### మాజీ ఎమ్మెల్యేలు రమేష్, షాజహాన్‌బాషా

మదనపల్లె, జనవరి 23 ప్రభాతవార్త :



రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశంపార్టీయేనని మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషాలు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ టిడిపిని ఆదరించి రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ చిన్నబాబు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, దారం అనితల ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిది ఆర్‌జె.వెంకటేష్, నాయకులు దొరస్వామినాయుడు, రాటకొండ మధుబాబు, ఎస్ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, సోమశేఖర్, పఠాన్‌ఖాదర్‌ఖాన్, లతీఫ్, గుత్తికొండ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో పురిటిబిడ్డ మృతి

మదనపల్లెక్రైం, జనవరి 23 ప్రభాతవార్త:



వైద్యుల నిర్లక్ష్యానికి మొదటి కాన్పులో పురిటిబిడ్డ మృతిచెందడం మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. బి.కొత్తకోట మండలం, బీరంగి పంచాయితీ, జరప్పల్లెకు చెందిన నరేష్ బార్య అలివేలు, ప్రసవం నొప్పులతో మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో సోమవారం రాత్రి చేరింది. వైద్యులు మంగళవారం వేకువజామున స్కానింగ్ లేకుండానే ప్రసవం చేయడంతో మగబిడ్డ మృతిచెందింది. బాధిత కుటుంబీకులు నిలదీయడంతో వైద్యులు నిర్లక్షంగా సమాధానం ఇచ్చారని బాధితులు ఆసుపత్రి ఆవరణంలోనే ఆందోళన నిర్వహించారు.

## విషంతాగి వివాహిత ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జనవరి 23 ప్రభాతవార్త:



కుటుంబ కలహాలతో ఓ వివాహిత చౌడేపల్లి మండలంలో జరిగింది. చౌడేపల్లి పోలీసులు మృతురాలి కుటుంబసభ్యుల కథనం మేరకు మండలంలోని కురప్పల్లెకి చెందిన గిరి బార్య జి.లీలావతి(46)మంగళవారం వేకువజామున భర్తతో గొడవపడి మనస్థాపం చెందింది. ఇంటిలో ఉన్న పురుగుతుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, ఆమెను 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది.

## అంగళ్ళులో ఉద్రిక్తత : టిడిపిచే ర్యాలీ

కురబలకోట, జనవరి 23 ప్రభాతవార్త:



మండలంలోని అంగళ్ళులో మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. టిడిపి అదినేత పిలుపు మేరకు జయహో బిసి సమావేశాన్ని నిర్వహించేందుకు తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ జి.శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు టిడిపి శ్రేణులు సిద్దమయ్యారు. అంగళ్ళు బస్టాండు నుంచి ర్యాలీగా భారత్ కళ్యాణ మండపం వద్దకు వెళ్ళేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో టిడిపి శ్రేణులు వాగ్వివాదానికి దిగారు. దీంతో అంగళ్ళు బస్టాండు సుమారు రెండు గంటల సేపు ఉద్రిక్తత నెలకొంది. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎట్టకేలకు ఇన్‌చార్జ్ జి.శంకర్‌యాదవ్ అంగళ్ళు కూడలి ప్రాంతానికి చేరుకోవడంతో నారా లోకేష్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం ర్యాలీగా సమావేశపు స్థలానికి చేరుకొన్నారు.

## టిడిపి హాయాంలోనే బిసిలకు ప్రాధాన్యత

### మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్

కురబలకోట, జనవరి 23 ప్రభాతవార్త:



బిసిలకు రక్షణ, న్యాయం కల్పించేంది టిడిపికే సాధ్యమవుతుందని తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ అన్నారు. మంగళవారం అంగళ్ళులోని భారత్ కళ్యాణ మండపంలో జయహో బిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిసిల పార్టీ అంటే టిడిపినే అన్నారు. టిడిపి హయాంలో బిసిల రిజర్వేషన్ 34శాతం ఉండగా, ఈ ప్రభుత్వంలో 24శాతానికి తగ్గించి రాజకీయ, ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని దుయ్యబట్టారు. బిసి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించారని ఆరోపించారు. ఆదరణ, పెండ్లికానుక తదితర పథకాలకు పాతర వేశారన్నారు. బిసిలపై దౌర్జన్యాలు, దాడులు, అక్రమ కేసులు బనాయించి వేధించారన్నారు. బిసిలకు మళ్ళీ ప్రాధాన్యత దక్కాలంటే మనం టిడిపిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకొని చంద్రబాబును సిఎం చేస్తే పూర్వవైభవం వస్తుందని గుర్తించుకొని ప్రతి ఒక్కరూ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. తంబళ్ళపల్లె ఎమ్మెల్యే నియోజకవర్గంలో భూదందా, ఇసుక, మద్యం, అక్రమ దౌర్జన్యాలు హెచ్చుమీరాయని ఆరోపించారు. అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పే కాలం ఆసన్నమైనందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు గురువారెడ్డి, రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ సురేంద్రయాదవ్, రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ వైజి.రమణ, కన్వీనర్ సురేంద్రయాదవ్, గుత్తికొండ త్యాగరాజు, నారాయణ స్వామి, మాజీ కన్వీనర్ ఎల్లారెడ్డి, భూమిరెడ్డి, డిఆర్.వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

కురబలకోట, జనవరి 23 ప్రభాతవార్త:



యువత రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని మదనపల్లె మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శివలింగయ్య అన్నారు. మంగళవారం జీవిఐసి కళాశాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ గమ్యస్థానాలకు చేరేలా జాగ్రత్తలు వహించాలని కోరారు. విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్లు ధరించాలని పరిమితిని మించి ఎక్కవ మందిని తీసుకెళ్లరాదని, మద్యం సేవించి ద్విచక్రవాహనాలు నడపరాదని జివిఐసి కరస్పాండెంట్ ఎన్‌వి.రమణారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో రూరల్ సిఐ శివాంజనేయులు, ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



మదనపల్లెక్రైం, జనవరి 23 ప్రభాతవార్త:

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరచారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన (క్యాట్ నాలెడ్జ్ అసిస్టెంట్ టెస్టు) ఒలంపియాడ్ లెవన్-2 పరీక్షల్లో 71మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో 8మంది రూ.9వేలు నగదు బహుమతి, 23మంది మెరిట్ సర్టిఫికెట్లు, 40మంది గోల్డ్ మెడల్స్‌ను అందుకొన్నట్లు తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను విద్యాసంస్థల ఏజిఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్, డీన్ అనీల్‌కుమార్, ఇన్‌చార్జ్ వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## నంది, జాతీయ సేవారత్న పురస్కారాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు

పీలేరు, జనవరి 23ప్రభాతవార్తః

జాతీయ స్థాయి నంది, సేవారత్న పురస్కారాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు ఎంపికైయ్యారు. ఈమేరకుమంగళవారం రేణిగుంటకు చెందిన ఎంప జబ్బార్ ట్రస్టు నిర్వాహకులు, సామాజిక ధర్మాక కళారంగ సేవకులు, ప్రోత్సాహకులు డాక్టర్ షేక్ ఫరీద్‌బాబా, హసీనాబాను దంపతులు తిరుపతికి చెందిన ఏఎస్ఐ ప్రసాద్‌రాజు జాతీయ సేవారత్న పురస్కారాలకు, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుబాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్‌బాష షేక్ లైట్ మ్యూజిక్ జానపద గాయని మోటివేటర్ గండికోట ప్రమీళ, శ్రీనటరాజ కూచిపూడి కళామందిరం నిర్వాహకురాలు ప్రముఖ నత్య కళాకారిణి హరితా నగేష్, జర్నలిజం మాస్ కమ్యూనికేటర్ ఫైన్‌ఆర్ట్సు కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్‌బాబు, పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని రచయిత్రి యాంకర్ ఎస్. స్రవంతి, ఉపాధ్యాయుని రచయిత్రి గాయిత్రిదేవి, గాయకులు ఎం.నారాయణస్వామి నంది పురస్కారాలకు ఎంపికైనట్లు పురస్కార ప్రధానోత్సవ నిర్వాహకురాలు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సరోజనమ్మ నుంచి మంగళవారం సమాచారం అందుకున్నారు. 27న హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే అభిలాష హెల్పింగ్ యాడ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ సేవారత్న, నందిపురస్కారాలు అందుకోనున్నారు.

## 40 లీటర్ల సారా, ద్విచక్రవాహనం స్వాధీనం

పీలేరు, జనవరి 23ప్రభాతవార్తః



స్థానిక ఎస్ఈబీ ,స్పెషల్ యూనిట్ వారికి మంగళవారం అందిన రహస్య సమాచారం మేరకు పీలేరు నుంచి కలికిరి వెళ్లే మార్గంలో అరవ వారిపల్లె గ్రామానికి వెళ్లే దారిలో ఒక పల్సర్ ద్విచక్రవాహనంపై 40 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా పట్టుకున్నాము, ద్విచక్రవాహనం నడుపుతున్న పి.శేఖర్ వాల్మీకిపురం మండలం దిగువ మేకలవారిపల్లె గ్రామం అతను ద్విచక్రవాహనం వదిలి పారిపోయాడు. అతనిని త్వరలో అరెస్టుచేస్తామని ఎస్ఈబీ సీఐ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు.

## తెలుగుదేశంపార్టీ కార్యకర్తల గుండెచప్పుడు నారా లోకేష్

### జగన్‌రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రాజంపేట అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల గుండెచప్పుడు నారా లోకేష్ అని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు అభివర్ణించారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జగన్‌రాజు ఆధ్వర్యంలో రాజంపేట ఆర్ఎస్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తెలుగుదేశంపార్టీకి చెందిన యువకులు పెద్దఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. అనంతరం 300 మంది తెలుగు యువత నేతలు రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువతకు మార్గదర్శి లోకేష్ అని జగన్‌రాజు కొనియాడారు. ఈ సందర్భంగా భారీకేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం జిల్లా మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమ కుమారి, రాజంపేట, వీరబల్లె పార్టీ మండల కమిటి అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యానాయుడు, భానుగోపాల్‌రాజు, మాజీ అధ్యక్షులు బాపనయ్యానాయుడు, కోవూరు సుబ్రమణ్యంనాయుడు, మార్కెట్‌కమిటి మాజీ ఉపాధ్యక్షులు టెక్స్‌మో మల్లికార్జుననాయుడు, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్యానాయుడు, మట్లి నాగార్జు ఆచారి, టిడిపి నేతలు నాగినేని దివాకర్, మేడికొండ వెంకటేష్, సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ క్రీడలు విజయవంతం చేయండి

### - ఎంపీడీవో సురేంద్రనాథ్



తంబళ్లపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ స్థాయిలో జరిగే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ అధికారులను కోరారు. మంగళవారం ఆయన అధికారులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలను విజయవంతం చేయడంలో అధికారుల చొరవ హర్షణీయమన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడల్లో భాగంగా క్రికెట్ పోటీలు కురబలకోట మండలం అంగళ్లులో జరుగుతాయని షటిల్ క్రీడలు ములకలచెరువు ఇండోర్ స్టేడియంలో, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు తంబళ్లపల్లెలో నిర్వహిస్తామని సచివాలయ ఉద్యోగులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించాలని సూచించారు. సమీక్షలో ఎంఈవో త్యాగరాజు, ఏవో ఆనంద్‌కుమార్, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చెల్లికి న్యాయం చేయలేని వారు రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడు

### - పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

పులివెందుల, జనవరి 23, ప్రభాతవార్త ః



చెల్లికి న్యాయం చేయలేని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందుల మున్సిపాలిటీలోని అంకాలమ్మ గుడి వీధి, గంటమస్తాన్‌వీధుల మీదుగా బేతేల్ చర్చి వరకు మంగళవారం బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీటెక్ రవితో పాటు ఆయన సతీమణి శ్రీలతారెడ్డి ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను విస్తరిస్తూ టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, కడప జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి మైసూరారెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టి నాయకులు మహబూబ్‌బాషా, ఖాసింవలి, భాస్కర్‌రెడ్డి, దిగువపల్లె అమర్, వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మిదేవి, ఆసియాబేగం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



రాయచోటి, జనవరి 23, ప్రభాత వార్త :

తెలుగుదేశం పార్టీ జాతీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు జన్మదినం సందర్భంగా రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన పార్టీ కార్యాలయంలో లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను తన అనుచరులతో కలిసి కేక్ కట్ ఘనంగా నిర్వహించారు. అలాగే టిడిపి పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు తన పార్టీ కార్యాలయంలో తన అనుచరులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తన కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా చైన్‌స్నాచింగ్ ముఠా అరెస్టు

### - 86 గ్రాముల బంగారంతో పాటు రూ.1.50 లక్షల నగదు స్వాధీనం

గాలివీడు, జనవరి 23(ప్రభాతవార్త):



దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్టు చేసినట్లు లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగాధరబాబు పేర్కొన్నారు. సీఐ కథనం మేరకు వివరాలలోకి వెళ్తే తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన విక్రమ్ పలని, కుమార్‌ఆదిత్య అనే ఇరువురు తరచూ దొంగతనాలకు పాల్పడేవారని తెలిపారు. గృహంలో ఎవరూ లేని సమయంలో వారిరువురు తాళాలు పగులకొట్టఇ ఇంటిలోకి వెళ్లి నగదు బంగారాన్ని తీసుకుని వెళ్లేవారని పేర్కొన్నారు. డీఎస్పీ ఆదేశాల మేరకు దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో ఎస్ఐ వెంకటశివకుమార్, వారి సిబ్బంది అల్తాఫ్, ఈశ్వర్‌నాయక్, షఫీలతో కలిసి దొంగలముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 86 గ్రాముల బంగారం, రూ.1.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని, అరెస్టు చేసిన వారిని లక్కిరెడ్డిపల్లె కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు. వీరిద్దరిపైన సంబేపల్లె పోలీస్‌స్టేషన్లో కూడా గతంలో కేసు నమోదై ఉన్నదని తెలిపారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

గాలివీడు, జనవరి 23(ప్రభాతవార్త):



మండలంలోని ప్యారంపల్లి పంచాయతీ పెడకంటి కొత్తపల్లికు చెందిన గీతారాణి(35) అనే మహిళ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ జీవన్ గంగాధరబాబు పేర్కొన్నారు. ఆయన కథనం మేరకు వివరాలలోకి వెళ్తే గీతారాణి అనే మహిళకు పది సంవత్సరాల క్రితం వివాహమైనదని వారికి ఒక కుమారుడు కలడని తెలిపారు. అయితే గత పది సంవత్సరాలుగా భార్యాభర్తలు విడిపోయి వేర్వేరుగా జీవిస్తున్నారన్నారు. మృతురాలు గీతారాణి గాలివీడులో నివాసం ఉండేదని కొడుకు పండుగల సమయంలో కూడా తన వద్దకు రాకపోవడంతో మనస్థాపం చెంది వారి సొంత ఊరు అయిన పెడకంటి కొత్తపల్లికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి పుల్లమ్మ ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లెకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

పెద్దమండ్యం జనవరి 23 ప్రభాతవార్త

మండలంలో తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలను పెద్దమండ్యం టిడిపిమాజి మండలఅద్యక్ష్యుడు సిద్దవర ం ప్రసాద్ అద్యక్ష్యతన ఘనంగాజరుపుకున్నారు. శిద్దవరం, పెద్దమండ్యంలలో నారాలోకేష్ చిప్రపటానికి పూలమాలలువేసి కేక్‌కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు. ఇలాంటి పుట్టినరోజువేడుకలను మరిన్నిజరుపుకోవాలని కోరారు. టిడపిజిందాబాద్, చంద్రబాబు న్యాయకత్వం రావాలని రాష్ట్రం అభివృద్ధిచెందాలని నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రెడ్డి, సయ్యద్‌షావల్లి, రామాంజులు, కెసిరెడ్డెప్ప, మహబూబ్‌బాషా, మల్‌రెడ్డి, మౌలా, మల్లికార్జున, సీతాపతి, బోడెంరామ్మోహనా, సుబ్బయ్య, పాలగిరిసయ్యద్, ఖయ్యూం, అక్బర్‌బాషా, పిమస్తాన్, రెడ్డిబాషా పాల్గొన్నారు.

## వైకాపా మండల సేవాదళ్ అధ్యక్షుడిగా రెడ్డికుమార్

తంబళ్లపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పలు మండల కార్యనిర్వాహక అధ్యక్షులను నియమించింది. ఇందులో భాగంగా మండలంలోని కోటకొండ పంచాయతీలోని రెడ్డికుమార్‌ను బలిజ సేవాదళ్(వింగ్) సంఘం మండల అధ్యక్షుడిగా కోసువారిపల్లి పంచాయతీకి చెందిన ఎం.బాలాజీ, మైనార్టీ సెల్ (దూదేకుల) సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు వైకాపా వర్గాలు తెలిపాయి. వీరిరువురు మండలంలో ఒవైపు రేషన్ బియ్యం(ట్రక్కు) సరఫరా ప్రతినిధులుగా ప్రజల్లో మంచి పేరు తేవడంతో పాటు వైకాపా అభివృద్ధి కోసం అహర్నిశలు చేసిన కృషి ఫలితంగా ఈ సదవేలే దక్కినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చౌడేశ్వర తోపాటు మండల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేతాజీని నేటియువత ఆదర్శంగా తీసుకోవాలి

బద్వేలు రూరల్, జనవరి23(ప్రభాతవార్త ):

నేటి యవత నేతాజి సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని అన్నారు. మంగవారం చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం డీవైఎఫ్ఐ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని నేటి యువత పరిశ్రమకోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీది ఒక చెరగని ముద్ర అన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మస్తాన్ షరీఫ్, పట్టణ నాయకులు జి.వి.రమణారెడ్డి, ఇమ్మానుయేల్; బాల గుర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 100 కుటుంబాలు చేరిక

**పోరుమామిళ్ళ రూరల్,జనవరి 23,ప్రభాతవార్త:**



మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్ రెడ్డి,అభ్యర్థి బొజ్జ రోశన్నల ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ మండలం అక్కలరెడ్డిపల్లే గ్రామంలోని సర్పంచ్ రాయపాటి గోపాలమ్మ,మాజీ సర్పంచ్లు రాయపాటి బాలయ్య మరియు యనమల తిరుపాలయ్య,మాజీ సింగిల్ విండో మెంబర్ ఎక్కులురి ప్రసాద్ రావు,రాయపాటి జనార్ధన్,వార్డ్ మెంబర్స్ ఉత్తి సుబ్బారాయుడు, రాజనాల పెంచలయ్య,దాసరిపల్లె లీలారాణి,విజయరావు,నిర్మలాదేవి,ఎక్కులూరు శ్రీను,వాలంటీర్లు అజయ్ కుమార్,మరియు ఎక్కులురు మహేష్,గుడిమి గుర్రప్ప, కమినెట్టి ఒబులేష్,కాకర్ల బాషా,రెగలగడ్డ శేఖర్లు చేరారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల పార్టీ అధ్యక్షులు భైరవ ప్రసాద్ మండల నాయకులు, కొండా కృష్ణరెడ్డి,సీత వెంకటసుబ్బయ్య,ఇమామ్ హుస్సేన్ చిన్న వెంకట సుబ్బయ్య,సుబ్బారావు,విజయ కుమార్ స్వామి, నాయకులు పాల్గొన్నారు.

## యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్రావు

**బద్వేలు , జనవరి23(ప్రభాతవార్త ):**



యువత వాహనాలు నడిపేటపుడు నిబంధనలు తూ.చ. తప్పక పాటించాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్రావు అన్నారు. రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాలలో 35వ జాతీయ రహదారి భద్రతా మహోత్సవ వేడుకలలో భాగంగా యువ శక్తి ద్వారా సామాజిక మార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేలు అర్బన్ సీఐ యుగంధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేఖర్రావు మాట్లాడుతూ వాహనాలు వేగంగా నడపడం ప్రమాదకరమని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో ట్రాఫిక్ నిబంధనలపై కొద్దిరోజులు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా యువత తగు జాగ్రత్తలు తీసుకుని నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి డ్రైవర్ వాహనం నడిపేటపుడు, ఇతర ప్రాంతాలకు వెళ్లేటపుడు ట్రాఫిక్ నిబంధనల హెచ్చరిక బోర్డులు కనపడతాయని వాటిని చూసి వేగాన్ని తగ్గించి వాహనాలు నడపాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మన ప్రాణాన్ని మనమే రక్షించుకునేలా వాహనాలలో వెళ్లేటపుడు డ్రైవర్ తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్చైర్మన్ వెంకటసాయి క్రిష్ణ, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న దర్గాలో 185వ గంధోత్సవం

**కడప వైద్యవిభాగం, జనవరి 23, ప్రభాతవార్త**




రవీంద్రనగర్ హుజూరా మసీదు వద్ద వెలసిన ఆస్థాన ఏ హజరత్ సయ్యద్ షా గౌస్ , శర్మద్ ఖాద్రి (ఆర్ఎ) స్వామి గారి 185వ గంధోత్సవం జనవరి నెల 25వ తేదీ గంధం, 26న ఉరుసు నిర్వహించబడునని దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి, సజ్జద నాషీన్ మడియాతో మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఉరుసు రోజు శుక్రవారం 26వ తేదీ రాత్రి 8గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారులు

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 23, ప్రభాతవార్త:**



ఏప్రిల్ నెలలో జరగబోవు శాసనసభ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఎన్నికల అధికారులు తహసీల్దార్ ఉదయశంకర్రాజు, ఎంఈవో చక్రేనాయక్లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో 33 పోలింగ్ కేంద్రాలున్నాయి. అందులో వసతులు లేని పోలింగ్ కకేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని వసతులు కల్పిస్తామని వారు తెలిపారు. పోలింగ్ కేంద్రం-3ను బుర్జుపల్లెకు మార్చారు. బుర్జుపల్లె పాఠశాలలో వసతులు లేవని నాడు-నేడు కింద పనులు జరుగుతున్నాయని తొందరలో విద్యుత్తు, మరుగుదొడ్లు, ర్యాంప్ అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆ పాఠశాల ఉపాధ్యాయునికి సూచించారు. అలాగే రెడ్డివారిపల్లె, ఎగువవడ్డెపల్లె, డి.రామాపురం, మేడిమూకులుగుంత, బి.ఎర్రగుడి, పాలెంగొల్లపల్లె పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**వేంపల్లె, జనవరి 23, ప్రభాతవార్త ః**

వేంపల్లెలోని షబ్బీర్ కార్యాలయంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలను పార్టీనేతలు, శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామి రెడ్డిలు కేకు కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ నారాలోకేష్ రాజకీయ ప్రవేశ సందర్భాల్లో వైకాపా నేతలు పప్పు అని, పులి కడుపున పిల్లి పుట్టిందని నానా రకాలుగా అవహేళన చేశారన్నారు. నేడు లోకేష్ అంటే పప్పు కాదు.. నిప్పు అని, పులి కడుపున పులే పుడుతుందని నిరూపించారన్నారు. యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టి రాష్ట్ర ప్రజల పరిస్థితి, ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి నియంతృత్వ వైకాపా ప్రభుత్వ పాలన అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక తీరును నిలదీశారన్నారు. అలాంటి యువనేత లోకేష్ పుట్టినరోజు వేడుకలకు టీడీపీ శ్రేణులు, అభిమానుల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అధికారంలోకి వచ్చేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ.22.50లక్షలు నగదు స్వాధీనం

**దువ్వూరు, జనవరి 23, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద సోమవారం రాత్రి రూ.22.50లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ వంశీధర్గౌడ్, రూరల్ సీఐ శ్రీనాథ్ సూచనల మేరకు వాహనాలు తనిఖీ చేపట్టామని తనిఖీ కేంద్రం వద్ద తెలంగాణ రాష్ట్రం హైదారబాదుకు చెందిన నరసింహారెడ్డి అనే వ్యక్తి హైదరాబాదు నుంచి పీలేరుకు వెళ్తూ రూ.22.50లక్షలు నగదును గుర్తించామన్నారు. ఈ డబ్బుకు సరైన ఆధారాలు లేకపోవడంతో ఆ నగదు స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. తదుపరి చర్య నిమిత్తం నగదును స్వాధీనం చేసుకొని తిరుపతి ఇన్కంట్యాంక్స్ శాఖకు అప్పగించామన్నారు. పెద్దమొత్తం నగదు స్వాధీనం చేసుకున్నందుకు సీఐ, ఎస్సైలను ఎస్పీ అభినందించారు.

## గ్యాస్‌సిలిండర్ పేలి ఇళ్లు దగ్ధం

### – రూ.10వేలు ఆర్థిక సాయం చేసిన తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు

**పెండ్లిమర్రి, జనవరి 23, ప్రభాతవార్త:**



మండలంలోని నందిమండలం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ ఇంట్లో సోమవారం అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్లు దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామగ్రి పూర్తి కాలి బూడిద అయ్యాయి. మంగళవారం తహసీల్దార్ ఉదయ్భాస్కర్రాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు.నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడంతో బాధితులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**రామాపురం, జనవరి 23, ప్రభాతవార్త:**

మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్రమంలో మంగళవారం తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రాయచోటి తెదేపా నియోజకవర్గ నాయకులు మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెదేపా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా నిలిచే పార్టీ తెదేపా అని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న వారికి పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. వృద్ధుల పట్ల ప్రేమానురాగాలతో ఉండాలని సూచించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

**కడప వైద్యవిభాగం, జనవరి 23, ప్రభాతవార్త:**



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కడప నియోజకవర్గ మాజీ ఇన్ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆధరణ నిరాశ్రయుల వసతి గృహంలో మరియు ఆల్‌షిఫా మానసిక వికలాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. అనంతరం మదరసాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు అలియాస్ నబీకోట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప లీగల్, జనవరి 23, ప్రభాతవార్త:**

కడప నగరం పక్కీరుపల్లెలో ఉన్న వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెక్రటరీ కం, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయ విజ్ఞాన సదస్సును లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం, లింగ సున్నితత్వం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, లోకాయుక్త లీగల్ సర్వీస్ అథారిటీ యాక్ట్, ఫోక్సో చట్టం ప్రమాసనరీ నోటు, చెక్‌బౌన్స్, ఉచిత న్యాయ సహాయం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 డొమెస్టిక్ వయోలెన్స్ యాక్ట్ 2013 తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మనోహర్, భాస్కర్, మనోహర్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పీలేరులో చంద్రబాబు బహిరంగ సభ స్థలం పరిశీలించిన డీఎస్పీ మహబూబ్‌బాషా

**పీలేరు, జనవరి 23 ప్రభాతవార్తః**



పీలేరులో 27వ తేదీ జరగనున్న రా..దలిరా.. చంద్రబాబు చేపట్టిన బహిరంగ సభ స్థలాన్ని రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా పరిశీలించారు. తెదేపా జాతీయనేత కిశోర్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ మహబూబ్‌బాషా, సీఐ మోహన్‌రెడ్డిలతో కలిసి హెలిప్యాడ్, సభాస్థలాన్ని, వాహనాల పార్కింగ్ స్థలాన్ని, ద్విచక్రవాహనాలతో పాటు ట్రాఫిక్ సమస్యలపై ఆరాతీశారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరిగే సభకు కోడూరు, రాజంపేట, రాయచోటి, తంబళ్లపల్లె, మదనపల్లెల నుంచి వచ్చే వాహనాలు ఏరూటు ఎలా వస్తాయని కిశోర్‌కుమార్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థులు అరటి ఆహార ఉత్పత్తులపై పరిశోధనలు చేయాలి

**పులివెందుల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త ః**



విద్యార్థులు అరటి ఆహార ఉత్పత్తులపై పరిశోధనలు చేయాలని లింగాల ఎంపీడీవో సురేంద్రనాథ్ అన్నారు. పులివెందులలోని ఆహార విజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాలకుచెందిన నాల్గో సంవత్సరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం మంగళవారంతో ముగిసింది. ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు చదువుతోపాటు నూతన పోషకాహార పదార్థాల తయారీపై దృష్టి పెట్టాలని తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ బేగ్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిబిరాన్ని విజయవంతం చేసిన గ్రామస్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**జమ్మలమడుగు, జనవరి 23, ప్రభాతవార్త:**



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంచి మనసున్న నాయకుడని మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథరెడ్డిలు అన్నారు. మంగళవారం లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ యువగళం పేరుతో కుప్పం నుంచి విజయనగరం వరకు ఎండకు, వానకు లెక్కచేయకుండా 226 రోజులు 3132 కి.మీ పాదయాత్ర పూర్తి చేసి రాష్ట్రంలో ప్రజల కష్టాలు చూసి చలించి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు

**కొండాపురం, జనవరి 23, ప్రభాతవార్త ః**



కొండాపురం మండలంలోని టీడీపీ కార్యాలయం, దత్తాపురంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో పాదయాత్ర చేసి అన్నివర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని రాబోయే టీడీపీ ప్రభుత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడన్నారు. నారాలోకేష్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసే పార్టీని బలోపేతం చేయాలన్నారు. యువగళం పాదయాత్రతో ప్రజల మన్ననలు పొందిన గొప్ప యువనాయకుడన్నారు. నారాలోకేష్ నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని అన్నివర్గాల ప్రజలు, యువకులు రాజకీయాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగేశ్వరరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రత్యూష్, సంగనబోయిన సత్యం, పెద్దిరాజు, నాగశంకర్, బాలనాగిరెడ్డి, జగదీష్‌రెడ్డి, కొండారెడ్డి, ప్రణయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### – రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం ః

ఏపీ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. కొండాపురం మండలంలోని సంకేపల్లెలో మంగళవారం 50కుటుంబాలు టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారికి భూపేష్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ఇక్కడకు వచ్చిన భూపేష్‌రెడ్డికి బాణసంచా, డప్పు వాయిద్యాలతో జనసందోహం నడుమ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుగవాసి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**చిన్నమండెం, జనవరి 23(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయనకు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అభిమానుల నడుమ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీడీపీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూఈ నెల 27వ తేదీ పీలేరులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగే రా కదలి రా కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అరాచక పాలనకు అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసే మన టీడీపీ పార్టీ అధికారం రావడం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని సూచించారు.ఓటర్ జాబితాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, మాజీ సర్పంచ్ రామయ్య, జిల్లా మైనార్టీ నాయకుడు ఇర్షాద్‌ఖాన్, మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్‌ఖాన్, బాలచంద్రయాదవ్, రాంప్రసాద్‌నాయుడు, రైస్‌మిల్ శంకర, సిద్దయ్య, అల్లా బకష్, మల్లు రెడ్డి సైఫుల్లా, తంజీర్, వాజీద్, శివయ్య, మక్బూల్, ఖాదర్‌బాషా, హనీఫ్, అస్మత్, ఫారుఖ్, అంజి, రామచంద్ర, లక్ష్మయ్య, షాబుద్దీన్, రంగా, శేఖర, బాబు, సమీర్, నవాజ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత నారా లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### టిడిపి నేత పోలి సుబ్బారెడ్డి

**రాజంపేట అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త**



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రాజంపేట నియోజకవర్గ టిడిపి నేత పోలి సుబ్బారెడ్డి తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యువకులతో కలిసి కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత నారా లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పరిస్థితులను తెలుసుకునేందుకు వేల కిలోమీటర్ల యువగళం పాదయాత్ర నిర్వహించి ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేశారన్నారు. యువ నేతగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర నభూతో నభవిష్యత్ అని పేర్కొన్నారు.కార్యక్రమంలో టిడిపి యువనేతలు నెట్టెం శంకర్‌నాయుడు, పోలేటి విశ్వనాథ్‌నాయుడు, ఊటుకూరు మాజీ సర్పంచ్ లక్ష్మీనరసయ్య, కిచ్చగారి శివ, కసిరెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసిన రెవెన్యూ అధికారులు

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 23 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజుపురం ప్రధాన రహదారికి పక్కనే ఉన్న సర్వేనంబరు 38/1 నందు కొంతమంది యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేస్తున్న సందర్భంలో గ్రామస్థుల ఫిర్యాదు మేరకు నిర్మాణాలను సంబంధిత రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా ఈ భూమి వ్యవహారం కోర్టుద్వారా తీర్పులు జరిగాయని, అందులో భాగంగా ఇప్పుడు అక్రమ నిర్మాణాలను చేపట్టడం తప్పక నిర్ణయించినట్లు తెలిపారు. అందులో యేటి పొరంబోకు అయినందున ఇరిగేషన్ అధికారులకు వివరాలను తెలిపామని వారినుంచి సంబంధిత ఉత్తర్వులు వస్తే తప్పక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎట్టకేలకు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న పనులను రెవెన్యూ అధికారి నిరంజన్ ఆపివేసినట్లు బాధితులు తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరానికి వెళ్లిన వీరబల్లి టిడిపి శ్రేణులు

### – ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**వీరబల్లి, జనవరి 23, ప్రభాత వార్త :**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు పుట్టిన రోజు వేడుకల సందర్భంగా రాజంపేటలో మంగళవారం తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు సి. జగన్‌మోహన్‌రాజు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి వీరబల్లి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, సర్పంచ్ నాగార్జునచారి, సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, అమరేశ్వరరాజు, బిసి నాయకులు జయరాం యాదవ్, తాటిగుంటపల్లి గ్రామ కమిటి అధ్యక్షులు భాస్కర్‌రాజు, నందకుమార్ నాయుడు, దుర్గం ఆంజనేయులు, సాయి, సుధాకర్, రామకృష్ణ, తెలుగు యువత నాయకులు సాయిరాం రాజు, పవన్ కళ్యాణ్, కెవిపల్లి రమణ, చందు, మహేష్, కిరణ్, నరేంద్ర, మంజు, శంకర్‌లతో పాటు అన్ని గ్రామాల నుంచి తరలి వెళ్లిన పార్టీ అభిమానులు, ఆ శిబిరంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం విశేషం. ప్రతి ఒక్కరిని పార్లమెంట్ అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు అభినందించారు. రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఎంతో గొప్ప కార్యక్రమమైన ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం హర్షనీయమని ఆయన ప్రశంసించారు.

## డాక్టర్ ఈసీ గంగిరెడ్డికి నివాళులర్పించిన కుటుంబ సభ్యులు

**పులివెందుల, జనవరి 23, ప్రభాతవార్త ః**



పులివెందుల పట్టణంలోని వైఎస్ కుటుంబీకుల ఘాట్ నందు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మామ దివంగత ఈసీ గంగిరెడ్డి 75వ జయంతి సందర్భంగా గంగిరెడ్డి సతీమణి సుగుణమ్మ, కుమార్తె వైఎస్ భారతి, కుమారుడు దినేష్‌కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. పులివెందుల నియోజకవర్గంలోని ప్రజలకు, చిన్న పిల్లలకు వైద్యసేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. అదే విధంగా ఆయన పలు సేవా కార్యక్రమాల కోసం ఇతోదికంగా ఆర్థికసాయం అందించి ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించేవారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వైఎస్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజుల్లా, కౌన్సిలరు పార్నపల్లె కిషోర్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో నీతి నియమాలు లేవు

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 23 ప్రభాతవార్త**



కాంగ్రెస్‌పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని రెండు పర్యాయాలు అధికారంలోకి తెచ్చింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆయన మరణించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అతిపెద్ద బహుమానాన్ని ఎఫ్ఐఆర్‌లో వైఎస్ఆర్ పేరు చేర్చడం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అక్రమ కేసుల్లో ఇరికించి 16 నెలలు జైల్లో పెట్టడం, ఉద్యోగులకు, వ్యాపారులకు వేదికగా ఉన్న హైదరాబాదు పట్టణం నుండి ఆంధ్రప్రదేశ్‌ను అన్యాయంగా విభజించడం ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్‌పార్టీ పనిచేసిందని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డికే పట్టం కట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ సాయికిషోర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ముజీబ్,ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి ప్రముఖులు పాల్గొన్నారు.

## బాబుతోనే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు!

**ఖాజీపేట,జనవరి 23,ప్రభాతవార్త:**



మంగళవారం సాయంత్రం ఖాజీపేట మండలం పత్తూరు పంచాయతీలోని నాగపట్నం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి మైదుకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఇంతింటికీ వెళ్లి మహిళలు,రైతులు, ప్రజలను కలిసి బాబు ప్రకటించిన మ్యాని ఫెస్టోలోని పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మిరెడ్డి,ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి,గంగిరెడ్డి రాజేష్ కుమార్ రెడ్డి (చిన్నా),సిద్ధారం ఖదిరుల్లా,హబీబ్,తుట్టే రాముయాదవ్,కొంగాని వెంకటసుబ్బయ్య,దాసరి శ్రీనివాసులు,గోవిందు సుబ్బయ్య,త్రిపురవరం హరినాథ్ రెడ్డి,పల్లె గంగాధర్,రామసుబ్బయ్య,పెద్దపోతు బ్రహ్మానాయుడు, శంకర్ నాయుడు,ఖాజీపేట ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,జెండాల మహబూబ్ బాషా,ఉప సర్పంచ్ రమణ,మామిళ్ళ కృష్ణా రెడ్డి తదితర తెదేపా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత ప్రతిభను వెలికితీయడం కోసమే ఆడుదాం ఆంధ్రా

**గాలివీడు, జనవరి 23(ప్రభాతవార్త):**



గ్రామీణ ప్రాంతంలోని యువత ప్రతిభను వెలికితీయడం కోసమే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యువత క్రీడలలో మంచి నైపుణ్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపా రు.కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, ఏఓ జాబీర్‌అహమ్మద్, వైకాపా జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురామ్, మండల జేసీఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## పెంచలకోన భక్తులకు నగదు, అన్నదానం వితరణ

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 23 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని బుడుగుంటపల్లె పంచాయతి తాడివాడిపల్లె అరుంధతివాడకు చెందిన గ్రామస్థులు పెంచలకోన పాదయాత్రను దృష్టిలో ఉంచుకుని ప్రయాణమై పోతున్న సందర్భంలో ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి 17 వేల నగదు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా దైవసన్నిధిలో భక్తులకు తమవంతు సాయంగా నగదు అందజేయడం పూర్వజన్మ సుకృతమని ధ్వజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, గోపి, రామక్రిష్ణ, బుల్లెట్ శివ, ఆర్‌వి రమణ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**బద్వేలు, జనవరి23(ప్రభాతవార్త ):**



తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పుట్టిన రోజు కార్యక్రమాన్ని బద్వేలులో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డిలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంల కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయమ్మ, రితేష్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉత్సాహంగా పాల్గొంటూ తండ్రికి తగ్గ తనయుడుగా నారా లోకేష్ పార్టీని నడిపిస్తున్నారని, మా నాయకుడు మరెన్నో శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుని ప్రజలకు అండగా నిలవాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రోశన్న, భైరవ ప్రసాద్, రామసుబ్బారావు, చె ంద్రాయుడు, విజయ్ కుమార్ స్వామి, సుబ్బారావు, కొండా కృష్ణారెడ్డి, ఇమామ్ హుసేన్

## రాజంపేటలో లోకేష్ జన్మదిన వేడుకలు

**రాజంపేట,జనవరి 23,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నారా లోకేష్ నాయుడు 41వ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం రాజంపేట పట్టణంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఆ పార్టీకి చెందిన నాయకులు పోటాపోటీలుగా జన్మదిన వేడుకలను నిర్వహించడంతో రాజంపేట పట్టణమే దద్దరిల్లిపోయింది.ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణంలో ఆ పార్టీ నాయకులు ర్యాలీలు నిర్వహించారు. అనంతరం వారి వారి కార్యాలయాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్నారు. మేడ విజయ శేఖర్‌రెడ్డి బైపాస్‌లోని తన కార్యాలయం వద్ద అత్యంత జనాలతో ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.